క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట, పోతిరెడ్డిపల్లి, నారాయణపూర్, దుమాల గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని ఏఈ పృథ్వీధర్ తెలిపారు. విద్యుత్ తీగల కింద పెరిగిన చెట్లను కొట్టేస్తున్నందున ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు ఉండదన్నారు.

వీర్నపల్లి: గర్జనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ లైన్ నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గర్జనపల్లి, వన్‌పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని వీర్నపల్లి సెస్ ఏఈ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్య ఆయుష్ మందిర్ తనిఖీ

వేములవాడఅర్బన్: రుద్రవరం గ్రామంలోని ఆరోగ్య ఆయుష్ మందిర్‌ను జిల్లా ఆరోగ్య శాఖ అధికారి రజిత మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, మందులను పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వైద్య సిబ్బంది తదితరులున్నారు.

అనారోగ్యంతో బాలుడు మృతి

తంగళ్లపల్లి: గోపాలరావుపల్లెకు చెందిన ములిగె ప్రవీణ్–లావణ్య కొడుకు హిమాన్షు(6 నెలలు) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించాడు. తెల్లవారుజామున అస్వస్థతకు గురైన బాలుడిని సిరిసిల్లలోని ఒక ప్రైవేటు పిల్లల ఆసుపత్రికి, అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తమ్ముడి మృతితో అక్క తేజస్విత(8) కన్నీరుమున్నీరయ్యింది. గ్రామంలో విషాదం నెలకొంది.

ఉన్నతాధికారుల పర్యటన వాయిదా

వేములవాడ: రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ పర్యటన వాయిదా పడినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 15న వేములవాడ ఆలయ విస్తరణ పనులపై గుడి పరిశీలన, భీమేశ్వరాలయంలో దర్శనాలు తదితర అంశాలను పరిశీలించిన తర్వాత 16న దేవాదాయ శాఖ మంత్రితో సమావేశం అనంతరం 17న శృంగేరి పీఠాధిపతుల వద్దకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన విషయం తెలిసిందే.

స్తంభాలు తొలగించాకే పనులు చేపట్టండి

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తా నుంచి ఎస్సీకాలనీ వరకు చేపట్టే రోడ్డు విస్తరణ పనులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించిన తర్వాతే చేపట్టాలని బీజేపీ నాయకుడు బత్తిని స్వామిగౌడ్ కోరారు.

రాజ్యాంగ పరిరక్షణకే కాంగ్రెస్ యాత్రలు

ముస్తాబాద్: రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పార్టీ ఊరూరా పాదయాత్రలు చేపట్టిందని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. బందనకల్, వెంకట్రావుపల్లె, మొర్రాపూర్ గ్రామాల్లో జైబాపు, జైభీం, జైసంవిధాన్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు మంగళవారం చేపట్టారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వనిత, కొండం రాజిరెడ్డి, గజ్జెల రాజు, అంజన్‌రావు, శ్రీనివాస్, సత్యం, నర్సింలు, నరేశ్, ఆంజనేయులు, విజయ్‌రెడ్డి, సారగొండ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలయ అభివృద్ధికి విరాళం

సిరిసిల్ల: గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట శివ, కేశవ, రామాంజనేయ ఆలయ అభివృద్ధికి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ మంగళవారం రూ.51వేల విరాళం అందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచర్ల వెంకన్న, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రతినిధి సంకెపల్లి సుధాకర్‌శర్మ చేతుల మీదుగా అందజేశారు.

పాఠశాలకు క్రికెట్ కప్

బోయినపల్లి: మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో విలాసాగర్ జట్టు విజేతగా నిలిచి కప్ సాధించింది. విలాసాగర్ జట్టు తరఫున క్రికెట్ ఆడిన పలువురు క్రీడాకారులు విలాసాగర్ పాఠశాల పూర్వ విద్యార్థులు కావడంతో.. వారందరూ తమకు వచ్చిన కప్‌ను మంగళవారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బొలగం శ్రీనివాస్‌కు అందించారు.

అంగన్‌వాడీలో పోషణ పక్షం



ధర్మారంలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

కోనరావుపేట: ధర్మారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్‌వైజర్ కనకమ్మ వివరించారు. పోషకాహారం ప్రాముఖ్యంపై తల్లులకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు జొన్నల అరుణ, నేరెళ్ల చంద్రకళ, వెలిశాల రమాదేవి, సీపీ పొన్నం మంగ, సీసీ రవి, మహిళా సంఘం అధ్యక్షురాళ్లు, ఆయాలు పాల్గొన్నారు.

రైతుల నిరసన



కోనరావుపేట: మల్కపేటలోని రిజర్వాయర్ కుడి కాలువ వద్ద రైతులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిజర్వాయర్ నుంచి ఊర చెరువులోకి నీరు నింపేందుకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను వెంటనే నిలిపివేయాలన్నారు. ఊర చెరువు నింపడంతో తమ పట్టా భూములు మునిగిపోతాయని, తమకు జీవనాధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాదాల నివారణపై అవగాహన



వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అగ్నిమాపక ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్ మాట్లాడారు. పోస్టర్ ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, బాలకృష్ణ, హమీద్, శ్రీలత, స్వరూప తదితరులున్నారు.

ముగిసిన రాములోరి బ్రహ్మోత్సవాలు



గంభీరావుపేట: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. 700 ఏళ్ల నాటి దేవాలయంలో ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. రోజుకో వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం మహా పూర్ణాహుతి, బలిహరణం, శేష హోమం, ధ్వజారోహణం, సప్త వర్ణాలు, ఏకాంత సేవ కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు.



ముస్తాబాద్-రాంరెడ్డిపల్లె మధ్య..



ముస్తాబాద్-ఆవునూర్ మధ్య..

పరచుకున్న పచ్చతోరణం

ముస్తాబాద్: మండుటెండల్లో ప్రజలు తల్లడిల్లుతున్నారు. 40 డిగ్రీలకు పైగా సెల్సియస్‌తో ఉష్ణోగ్రతలు మండిపోతుండగా.. ప్రజలు తాళలేక అవస్థలు పడుతున్నారు. కానీ ఈ రహదారుల వెంట ప్రయాణికులు మాత్రం చెట్ల నీడన చల్లచల్లగా ప్రయాణం సాగిస్తున్నారు. హరితహారంలో నాటిన మొక్కలు పచ్చదనంతోపాటు చక్కటి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. చల్లదనం ఇవ్వడమే కాదు.. మంచి నీడనిస్తున్నాయి. పోతుగల్-ఆవునూర్, ముస్తాబాద్-రాంరెడ్డిపల్లె, నామాపూర్-చిప్పలపల్లి, చిప్పలపల్లి-ముచ్చర్ల గ్రామాల మధ్య రహదారిపై ఉన్న చెట్లు ప్రయాణికులను సేదదీరుస్తున్నాయి. ఎండల నుంచి ప్రయాణికులను రక్షిస్తున్నాయి.



ముస్తాబాద్: కొండాపూర్, నారాయణపూర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై ఉన్న వంతెన వద్ద రహదారి ప్రమాదకరంగా ఉంది. కొండాపూర్ నుంచి వంతెన దాటగానే నారాయణపూర్ ప్రారంభంలో ఒకవైపు మట్టి కొట్టుకుపోయింది. దీంతో వాహన చోదకులు ప్రమాదానికి గురవుతున్నారని రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శాంతయ్య, డీఈ, సెల్ నంబర్: 9440818420

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జవారిపేటలో కేంద్రం ప్రారంభిస్తున్న ప్రసాద్

ఇల్లంతకుంట: ఒక కేంద్రం తప్ప మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం ముగిసిందని, రెండు రోజుల్లో వడ్ల కొనుగోలు మండలంలో ప్రారంభమవుతుందని ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ తెలిపారు. మంగళవారం వంతడుపుల, రహీంఖాన్‌పేట, వెల్జీపుర్, ఓబులాపూర్, వల్లంపట్ల, కందికట్కూర్, పొత్తూరు, గాలిపెల్లి, ముస్కానిపేట, జవారిపేట తదితర గ్రామాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఐకేపీ సిబ్బందితో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు రాంప్రసాద్, వీరేశం, రాజేశం, సత్యారెడ్డి, వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తంగళ్లపల్లి, మండెపల్లి, కస్బేకట్కూర్, గండిలచ్చపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, సింగిల్విండో వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు పెద్దూరి తిరుపతి, చుక్క రాజశేఖర్, ఎగుర్ల ప్రశాంత్, శ్రీకాంత్‌గౌడ్, చెన్నమనేని ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రానివ్వం

ఎల్లారెడ్డిపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వబోమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట మండలాల్లో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో బుధవారం ధాన్యం తూకం మొదలవుతుందన్నారు.

వేములవాడరూరల్: రైతులకు సేవ చేసేందుకే తాము పని చేస్తున్నామని, రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దే విక్రయించాలని ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. లింగంపల్లి, బొల్లారం, హన్మాజిపేట, అచ్చన్నపల్లి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రాజుతో కలిసి ప్రారంభించారు. సెస్ డైరెక్టర్ దేవరాజం, వ్యవసాయ అధికారి వినీత, ప్యాక్స్ సీఈవో లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పర్శరాములు, స్రవంతి, ప్యాక్స్ డైరెక్టర్లు సురేందర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంగస్వామి, వంగపల్లి మల్లేశం, ఎల్లాగౌడ్, ప్రవీణ్, రైతులు తదితరులున్నారు.

కోనరావుపేట: గ్రామాల్లో రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కనగర్తి, మామిడిపల్లిలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, ఎంపీటీసీ లింగంపెల్లి లక్ష్మి, ఉప సర్పంచ్ వంగపెల్లి దేవరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, ట్రాక్టర్ యూనియర్ అధ్యక్షుడు రావులపెల్లి మహిపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన బార్ కార్యవర్గం



వేములవాడ: నూతనంగా ఎన్నికైన వేములవాడ బార్ కార్యవర్గం జిల్లా జడ్జి ప్రేమలతను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించి రాజన్న ప్రసాదాన్ని అందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి, గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు కటకం జనార్దన్, సహాయ కార్యదర్శి నాగుల సంపత్, పంపరి శంకరయ్య, బొజ్జ మహేందర్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, గుడిపల్లి మహేశ్ ఉన్నారు.

కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం

సిరిసిల్లకల్చరల్: జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ప్రేమలత ప్రారంభ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. రిబ్బన్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. న్యాయవాదుల సంఘం ప్రతినిధులు జూపల్లి శ్రీనివాసరావు, తంగళ్లపల్లి వెంకటి, అనిల్‌కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రేపు న్యాయ విజ్ఞాన సదస్సు

కోనరావుపేట: కనగర్తిలో ఈనెల 17న న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవా అథారిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని రెడ్డి సంఘ భవనంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ న్యాయ సేవలపై అవగాహన, సహాయం తదితర కార్యక్రమాలుంటాయన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

తంగళ్లపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ అన్నారు. మంగళవారం మండెపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళామండలి ఎన్నికలు



నూతన కార్యవర్గం

కోనరావుపేట: శ్రీసీతారామాంజనేయ కళామండలి మండల అధ్యక్షుడిగా పోగుల రవీందర్‌రెడ్డి(కనగర్తి) ఎన్నికయ్యారు. మంగళవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పాలకుర్తి శంకర్‌గౌడ్(నిజామాబాద్), ప్రధాన కార్యదర్శిగా తాళ్లపెల్లి శంకర్(కొండాపూర్), కోశాధికారిగా యెల్ల రాంరెడ్డి(కనగర్తి), ప్రధాన సలహాదారుగా నాయిని ప్రభాకర్‌రెడ్డి(పల్లిమక్త), సభ్యులుగా బడుగు నర్సింగం(నిజామాబాద్), బడే గంగారాం(కనగర్తి), ఈర్ల రవి(నిజామాబాద్) ఎన్నికయ్యారు.

సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్‌గా గణేశ్



తంగళ్లపల్లి: మండలానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు, గాయకుడు వంతడుపుల గణేశ్ మంగళవారం సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మండలానికి చెందిన మరో కళాకారుడు గడ్డ శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ టీమ్ లీడర్‌గా ఎన్నికయ్యాడు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

బోయినపల్లి: పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన వారు అన్ని రంగాల్లో రాణించి తమ సత్తా చాటాలని పద్మశాలీ సమాజ సేవాసంఘం మండల అధ్యక్షుడు జక్కని లక్ష్మినారాయణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా నీలోజిపల్లికి చెందిన జక్కని లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శిగా బోయినపల్లికి చెందిన బిల్ల సత్యనారాయణ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ద్యావనపెల్లి శ్రీహరి తెలిపారు.

గ్రామాల్లో వాటర్ షెడ్ యాత్ర

ఎల్లారెడ్డిపేట: దేవునిగుట్టతండా, బాకూర్‌పల్లి గ్రామాల్లో మంగళవారం వాటర్ షెడ్ యాత్ర నిర్వహించారు. అధికారులు వాటర్ షెడ్ పనుల ప్రాముఖ్యాన్ని గ్రామస్తులకు వివరించారు. ప్రధాన రహదారులను శుభ్రం చేసే పనులను అధికారులు, నాయకులు చీపుళ్లతో ఊడ్చి ప్రారంభించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరబేగం, ఎంపీడీవో సత్తయ్య, ప్రాజెక్టు అధికారి శ్రీహరి, డీపీఎం పద్మయ్య, ఏపీవో కొమురయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన 2.0 కార్యక్రమంలో భాగంగా లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాల్లో మంగళవారం వాటర్ షెడ్ పనులపై అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో రాజేందర్, ప్రాజెక్ట్ అధికారి శ్రీహరి, డీపీఎం పద్మయ్య, ఏపీవో అరుణ, వాటర్ షెడ్ టీవో రమేశ్, ఏపీడీ రమేశ్, డీపీఎం సుదర్శని, ఏపీఎం సుదర్శన్, ఈసీ అర్షద్‌పాషా, టీఏలు నాగరాజు, భార్గవచారి, ఏవో సలావోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి

వేములవాడఅర్బన్: ఈనెల 21, 22ల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదారి రాములు తెలిపారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు గాజుల పోశెట్టి, శ్రీనివాస్, లక్ష్మణ్, నరేశ్ తదితరులున్నారు.

నాడు నక్సలైటుగా.. నేడు బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా..



ఎల్లారెడ్డిపేట: నాటి పీపుల్స్‌వార్ నక్సలైట్ల నినాదాలను గోడలపై రాసిన ప్రస్తుత బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నేడు గోడలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ పేరు రాస్తూ ఆకట్టుకున్నారు. అప్పటి పీపుల్స్‌వార్ నక్సలైట్లతో సంబంధాలు కలిగి ఉండి విప్లవ ఉద్యమంలో అనేక కాలం పని చేశారు. పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేయగా.. కొంతకాలం జైలు జీవితం అనుభవించారు. పీజీ వరకు విద్యాభ్యాసం చేసిన ఆగయ్య నక్సలైట్ల నినాదాలను సిరిసిల్ల ప్రాంతంలో అనేక గ్రామాల్లోని గోడలపై రాశారు. విద్యాధికుడైన ఆగయ్యను నక్సలైట్లు పార్టీ సిద్ధాంతాల ప్రచారం కోసం వినియోగించుకున్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆగయ్య వరంగల్ మహాసభ నేపథ్యంలో తమ నేత కేసీఆర్ పేరును గోడలపై రాయడంతో.. అప్పటి ఆయన జ్ఞాపకాలను పలువురు గుర్తు చేసుకున్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవానికి తరలిరండి

ముస్తాబాద్: బీఆర్‌ఎస్ రజతోత్సవ వరంగల్ మహాసభకు పెద్దఎత్తున అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు కోరారు. ముస్తాబాద్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న వరంగల్‌లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ 25వ వసంతోత్సవ మహాసభ ఉంటుందన్నారు. సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, చెవుల మల్లేశ్, శీలం స్వామి, అన్వర్, బాల్‌లక్ష్మి, స్వర్ణలత, రాములు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో మంగళవారం చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించారు. సిరిసిల్ల, నేరెళ్ల సింగిల్విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, నాయకులు మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, సురభి నవీన్‌రావు, సిలివేరి చిరంజీవి, కొమురయ్య, జగత్, నర్సయ్య, రామ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువ వికాసం పథకానికి 3,185 దరఖాస్తులు



దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది

తంగళ్లపల్లి: మండలవ్యాప్తంగా గడువు తేదీ లోపు రాజీవ్ యువ వికాసం పథకానికి 3,185 మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో కె.లక్ష్మినారాయణ మంగళవారం తెలిపారు. 2,321 మంది మాత్రమే ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించారని, మరో 864 మంది దరఖాస్తులు సమర్పించాల్సి ఉందన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి 126 మంది హాజరు కాగా.. 31 మందిని క్యాటరాక్ట్(మోతెబిందు) ఆపరేషన్ కోసం రేకుర్తి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వీరందరికీ బుధవారం ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నారు. భోజన వసతి, రవాణా సౌకర్యం, మందుల ఖర్చులను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీశ్ అందించారు. క్లబ్ సెక్రటరీ నాయిని భాస్కర్‌రెడ్డి, ట్రెజరర్ రావుల లింగారెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ పయ్యావుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

రుద్రంగి: విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సెస్ వేములవాడ సబ్ డివిజన్ ఏఏవో జగదీశ్ అన్నారు. సెస్ సంస్థ, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో రైతులకు విద్యుత్ వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేశ్, సెస్ సిబ్బంది లావుడ్య మహేశ్, రైతులు కేశిరెడ్డి నర్సారెడ్డి, సనుగుల గంగాధర్, బోయిని బక్కయ్య, గండి నర్సయ్య, నోముల జనార్దన్, సామ గంగారెడ్డి, లావుడ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల కట్టడికి సహకరించాలి



మర్రిగడ్డలో అవగాహన కల్పిస్తున్న చందుర్తి సీఐ, ఎస్సై

చందుర్తి: నేరాలను అరికట్టేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పోలీసులకు తమవంతు సహకారాన్ని అందించాలని చందుర్తి సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. మర్రిగడ్డ గ్రామంలో నేరాల కట్టడికి పోలీసులు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై అంజయ్య, మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతుపూరి బాలకృష్ణారెడ్డి, గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఎండాకాలంలో జాగ్రత్తగా ఉండాలి

ఇల్లంతకుంట: వెంకట్రావుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి 8 గంటలకు కమ్యూనిటీ పోలీస్ అవగాహన కార్యక్రమం ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ నిర్వహించారు. ఎండాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, దొంగతనాలు జరిగే అవకాశముంటుందన్నారు. గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.